| | |
|---|---|
| **Date:** 22.12.2021 | **Publication:** Sakshi |
| **Page no.:** 2 | **Edition:** Hyderabad |
| **Headline:** Bajaj Allianz General Insurance launches 'Health Prime' rider | |

# బజాజ్ అలయంజ్ నుంచి 'హెల్త్ ప్రైమ్' రైడర్

- ఆరోగ్య బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీలతో కలిపి తీసుకొనే వెసులుబాటు



పుణె: ప్రైవేట్ రంగ బజాజ్ అలయంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తాజాగా తమ పాలసీదారుల కోసం 'హెల్త్ ప్రైమ్' పేరిట రైడర్‌ను ప్రవేశపెట్టింది. కంపెనీ అందించే ఆరోగ్య బీమా పాలసీలు, వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీలతో కలిపి దీన్ని తీసుకోవచ్చు. ఈ రైడర్ కింద టెలీకన్సల్టేషన్, వార్షికంగా హెల్త్ చెకప్, డాక్టర్ కన్సల్టేషన్, నిర్దిష్ట డయాగ్నోస్టిక్స్ వ్యయాలకు సంబంధించిన కవరేజీ పొందవచ్చు. హెల్త్ ప్రైమ్ రైడర్‌లో వ్యక్తిగత ప్లాన్లకు సంబంధించి 6 రకాల ప్లాన్లు ఉంటాయని సంస్థ ఎండీ తపన్ సింఘెల్ తెలిపారు. వీటి ప్రీమియం రూ. 63 నుంచి రూ. 1,084 దాకా ఉంటుంది (జీఎస్టీ అదనం). అలాగే ఫ్యామిలీ ఫ్లోటర్ పథకాల్లో 3 ప్లాన్లు ఉంటాయి. వీటి ప్రీమియం రూ. 1,146 నుంచి రూ. 2,348 వరకూ (జీఎస్టీ అదనం) ఉంటుంది. దేశవ్యాప్తంగా 90,000 మంది పైచిలుకు డాక్టర్లు, 2,500 పైగా ల్యాబ్స్ తమ నెట్‌వర్క్‌లో ఉన్నాయని సింఘెల్ పేర్కొన్నారు.